# అనుమానం

**అదే చూపు. సందేహం లేదు, వాడు నా వైపే చూస్తున్నాడు. చూస్తుంటే రౌడీలా ఉన్నాడు. నేను గత వారం రోజులుగా కాలేజీ సెంటర్‌కు రావడానికి భయపడుతున్నాను. మా ఇంటికి కాలేజీ సెంటర్ ఫర్లాంగు దూరం. పళ్లు, కాయగూరలు, న్యూస్‌పేపర్ లాంటివి ఏమి కావాలన్నా అక్కడికి వెళ్లాలి. వెళ్లిన ప్రతీసారీ చూపులతో ఈ రౌడీ నన్ను భయపెడుతున్నాడు.**

పది రోజుల క్రితం పోస్టాఫీసులో పాసు బుక్కు నుంచి డబ్బులు తీసుకోవాలని వెళ్తే, అక్కడ క్లర్కు "ఇప్పుడు డబ్బులు లేవు, రేపు రండి" అని అన్నాడు. మరుసటి రోజు వెళ్లినా అదే సమాధానం. నాకు చాలా కోపం వచ్చి విసుక్కొని, మీపై ఆఫీసులో రిపోర్ట్ చేస్తానని బెదిరించాను. ఆ క్లర్కు పంపిన మనిషై ఉంటాడు ఈ రౌడీ. అనవసరంగా గొడవ పడ్డాను. వాడు ఎప్పుడు డబ్బులు ఇస్తే అప్పుడు తీసుకోవలసింది. పాపం వాళ్లకీ బోల్డు పని. నా ఒక్కరి కోసం పనిచెయ్యరు కదా! నాలాగ ఎందరో కస్టమర్స్. అయినా నాకు పోస్టాఫీసులో ఎకౌంట్ ఎందుకు? దానిని ఎప్పుడోగానీ ఉపయోగించను. నా ఎకౌంట్ వలన వాళ్లకీ పాపం పని పెరుగుతుంది. ఎకౌంట్ మూసేస్తే బాగుంటుంది. ఈ ఆలోచన ముందుగా వచ్చి ఉంటే, ఈ రౌడీ గొడవ ఉండేది కాదు. ఆ పోస్టాఫీస్ క్లర్కు చాలా సౌమ్యుడిలా కనబడతాడే! ఇలా రౌడీని పంపి ఉండడు. మరి ఎవరబ్బా ఈ రౌడీ?

ఆ! ఇప్పుడు గుర్తొచ్చింది. గత వారం రోడ్ దాటుతుంటే ఎవడో స్కూటర్‌పై కిందా మీదా చూడకుండా స్పీడ్‌గా వచ్చాడు. అదృష్టం బాగుండి నేను చూసుకొని ఆగాను. అయినప్పటికీ స్కూటర్ హేండిల్ నా చెయ్యికి తగిలింది. వెంటనే ఆవేశంగా తిడుతూ కేకవేశాను. వాడు స్కూటర్ ఆపి, నా వైపు చూసి వెంటనే వెళ్లిపోయాడు. ఆరోజు నేను తిట్టిన తిట్లు వినబడి ఉంటాయి. నన్ను ఏదో చెయ్యాలని ఇలా కాలేజీ సెంటర్ దగ్గర కాపు కాస్తున్నాడు. అయినా రోడ్ దాటినప్పుడు మనం జాగ్రత్తగా ఉండాలి. పాపం, స్కూటర్ మీద స్పీడ్‌గా వచ్చేవాళ్లు



మన కోసం ఆగడం కష్టం కదా! పాపం, వాడి స్కూటర్ బ్రేక్ పనిచేస్తుందో లేదో! మనం ఎదుటివాళ్లను అర్థం చేసుకోవాలి. నేను తిట్టడం తప్పే. అయినా ఈ మాత్రం దానికి ఇలా వెంటపడటం బాగోలేదు. వాడేనా ఈ రౌడీ? ఏమో? మరి వాడు కాకపోతే ఈ రౌడీ ఎవరబ్బా!

వీడు కొబ్బరి బోండాం కొట్టువాడి మనిషి కాదు కదా! గత ఆదివారం ఎప్పటిలాగే నేను, మా ఆవిడ, అమ్మాయి కలసి బోండాం నీరు తాగడానికి వెళ్లాం. ఒక్కొక్క బోండాం ఏడు రూపాయలు, ముగ్గురికీ ఇరవై ఒక్క రూపాయలు అవుతాయి. అయినాసరే ఆరోగ్యానికి మంచిదని వారానికి రెండు, మూడుసార్లు తాగుతాం. ఒక్కొక్కసారి నీరు ఉండవు, అయినా డబ్బులు తగ్గించరు. గొణుక్కుంటూ డబ్బులు ఇస్తాను. ఎప్పటిలాగే ఈసారి ముదురుగా ఉంటే నాకు వద్దని ముందే చెప్పాను. అయినా ముదురు కాయ ఇచ్చాడు. నేను తీసుకోనన్నాను. కొట్టిన బోండాం నేనేమి చేసుకుంటానని వాడంటాడు. ఇలా వాదించుకున్నాం. ఒకవేళ వాడేమయినా మనమీదకు మనిషిని పంపాడా? అనవసరంగా కొబ్బరి బోండాం కోసం గొడవ పడ్డాను.

ఈ రౌడీ గురించి ఇలా ఎన్ని రోజులని భయపడతాం. ఈ రోజు తేల్చుకోవాలని, ఆ రౌడీనే అడిగాను ఎందుకలా చూస్తున్నావని. దానికి వాడు "సార్ మీరు శ్రీనివాస్‌గారు కదా! నేను రమణను.. గుర్తులేనా సార్. మీరు బొబ్బిలిలో పనిచేసినప్పుడు మీ దగ్గర ఒక సంవత్సరం అప్రెంటీస్‌గా చేశాను. ఇప్పుడు ఇక్కడ ఉద్యోగం వచ్చింది సార్. మిమ్మల్ని వారం నుంచి చూస్తున్నాను. మీరు అవునోకాదో అని చిన్న డౌటు. ఈ రోజు మీ గొంతు వినగానే మీరేనని అర్థమయింది. చాలా ఏళ్ల తర్వాత మిమ్మల్ని చూశాను, చాలా ఆనందంగా ఉంది సార్" అని అన్నాడు.

నేను బొబ్బిలి విడిచిపెట్టి చాలా రోజులయింది. కొద్దిసేపు మాట్లాడిన తర్వాత రమణను గుర్తుపట్టాను. అప్రెంటీస్‌లు ఒక్క సంవత్సరం మాత్రే పనిచేస్తారు. ప్రతీ సంవత్సరం కొత్త బేచ్ వస్తుంది. అందువలన రమణను వెంటనే గుర్తుపట్టలేకపోయాను.

**-మార్కొండ పట్నాయకుని లక్ష్మి**
**(హైదరాబాద్)**

వాడి శత్రువై పోయింది"

అది వింటూనే పడీపడీ పగలబడి నవ్వాడు రాజగోపాలం. అంతలోనే నవ్వు ఆపి సీరియస్‌గా మారిపోయాడు.

"శేషూ! ఏనాడో యాదృచ్ఛికంగా జరిగిన ఒక సంఘటనని పట్టుకుని, ఇన్నాళ్లయినా, ఇన్నేళ్లయినా, ఎంతో జ్ఞానాన్ని పెంచుకున్నా, వంకాయ పట్ల నీ అభిప్రాయాన్ని మార్చుకోలేకపోయావు. అలాంటిది, ఇప్పుడిప్పుడే జీవితాన్ని అర్థం చేసుకుని, భవిష్యత్తును ప్రేమించడం మొదలుపెట్టిన నీ బిడ్డ, తనకు జీవశాస్త్రం ఇష్టం లేదని, ఆర్ట్స్ గ్రూపు ద్వారా అయ్యేయస్ చేయాలని ఉందని చెప్పినప్పుడు, తను బై.పి.సి. గ్రూప్ తీసుకుని, మెడిసిన్ కోసం ప్రయత్నించాల్సిందేనని, బలవంతాన నీ అభిప్రాయాన్ని రుద్దబోయావ్. ఫలితం.. ఈ రోజు ఉదయం నువ్వు స్కూలుకి వెళ్లే ముందు కూడా నువ్వు అదే మాట కాస్త గట్టిగా చెప్పేసరికి, మనస్తాపం చెంది, పురుగుల మందు తాగేశాడు. వంకాయకి, మెడిసిన్‌కి పోలిక లేకపోయినా వాటి పట్ల మీ తండ్రీకొడుకుల్లో పెరిగిన వ్యతిరేక భావాలు సమానమే.. గదా! ఇంత కన్నా చెప్పేదేం లేదు. ఆలోచించు"

నా కనుల వెంట జలజల రాలుతున్న కన్నీళ్లు. నిజమే.. నేను చవిచూసిన దుర్భర పేదరికాన్ని నా బిడ్డ చూడకూడదనుకున్నాను. నా తల్లి వైద్యం కోసం, తండ్రి హార్ట్ ట్రీట్‌మెంట్ కోసం డాక్టర్ల చుట్టూ తిరుగుతున్నప్పుడు, నా శక్తికి మించినా, నా బిడ్డను కూడా ఓ డాక్టరుగా చేయాలనుకున్నాను. అంకితభావం, సేవా తత్పరతతో వాడు దేశం గర్వించేలా ఎదిగితే చూసి పులకించిపోవాలనుకున్నాను. నా వైపు ఆలోచనలతో, అతడి అభిరుచిని పట్టించుకోలేకపోయాను. ఈ దేశంలో వేలు, లక్షల మంది తల్లిదండ్రులు చేస్తున్న తప్పునే నేనూ చేశాను. నాకు శత్రువుగా మారడం ఇష్టం లేక నా కొడుకు, తనకి తనే ద్వేషించుకుని, ఈ లోకం వదలిపోవాలనుకున్నాడు.

లక్కీగా.. నాకు తప్పు సరిదిద్దుకునే అవకాశం ఇంకా ఉంది. నా మోము తేట పడింది. మనసు తేలిక పడింది.

హాస్పిటల్‌కి తిరిగి వచ్చేసరికి ప్రణీత్ తన తల్లితో మాట్లాడుతున్నాడు. ఆప్యాయంగా అతడి నుదుట చుంబించాను. నా భావం అతడి అణువణువులో కొత్త ఉత్తేజం నింపుతుందని తెలుసు.

**-సి.వి.నరసింహదాసు (కోల్‌కటా)**